# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :259 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 21-12-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఎన్నికల హామీలపై చర్చ జరగాల్సిందే.. : తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్, డిసెంబర్ 20 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవికాని హామీలు ఇచ్చిందని, ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఆ హామీలపై చర్చ పెట్టాలని తాము కోరామని తెలిపారు. ఇవాళ ఉదయం శాసనసభ సమావేశాల ప్రారంభానికి ముందు మీడియా పాయింట్‌లో తలసాని మాట్లాడారు. ఫార్ములా వన్ రేసు సందర్భంగా అవినీతి జరిగిందంటూ తమ నాయకుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, ఫార్ములా వన్‌పై చర్చ జరగాలని తాము డిమాండ్ చేస్తున్నామని తలసాని వెల్లడించారు. శాసనసభలోతమ దళిత ఎమ్మెల్యేలకు చెప్పులు చూపించారని ఆయన ఆరోపించారు. సభ రికార్డులు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తాము అన్ని విధాల సభకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

## ఫార్ములా-ఈరేస్ కేసులో అణాపైసా అవినీతి జరగలేదు



హైదరాబాద్, డిసెంబర్ 20 :ఫార్ములా-ఈ రేస్ కేసులో అణాపైసా అవినీతి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో ఈ కేసులో అవినీతి లేదని తేలిందన్నారు. ప్రొసీజర్ కరెక్ట్‌గా లేదని మాత్రమే అన్నారని చెప్పారు. ప్రభుత్వం కేసుపై ముందుకు వెళ్తే న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. హెచ్ఎండీఏ ఒక కార్పొరేషన్ అని, హైదరాబాద్ నగర ప్రగతికి పనికి వచ్చే ఏ కార్యక్రమానికైన డబ్బులు ఖర్చు చేయవచ్చని తెలిపారు. హెచ్ఎండీఏ చేసే ప్రతి పనికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదని చట్టంలోనే ఉందన్నారు. దానికి ఆ మేరకు స్వతంత్రత ఉందని చెప్పారు. అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేశారు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సీఎంను ఎవరో తప్పుదోవ పట్టిస్తున్నారా లేదా ముఖ్యమంత్రే అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడంలేదని చెప్పారు. తనపై కేసు నిలవడదని స్పష్టం చేశారు. లీగల్‌గా ముందుకు వెళ్తామని, లంచ్ మోషన్ పిటిషన్‌పై కోర్టు తేలుస్తుందన్నారు. ఓఆర్ఆర్ లీజు అంశంలో సిట్ ఏర్పాటుపై కూడా కేటీఆర్ స్పందించారు. టీఓటీ పద్ధతి దేశంలో ఇప్పటికే అమలులో ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజు డబ్బును రైతు రుణమాఫీకి ఉపయోగించామని చెప్పారు. ఆర్థిక వనరుల సమీకరణపై అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ అనేక సూచనలు ఇచ్చింది. ఓఆర్ఆర్ నుంచి డబ్బులు సేకరించవచ్చని సూచించింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా జాతీయ రహదారులు నుంచి డబ్బులు సేకరిస్తున్న టీఓటీ తరహాలోనే ఓఆర్ఆర్ లీజు నుంచి డబ్బులను సేకరించాం. ప్రైవేట్ కంపెనీకి లబ్ధి చేకూర్చినట్టు ఆరోపిస్తున్న రేవంత్ ఆ కంపెనీతో లీజుని ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో ఓఆర్ఆర్ లీజుపై రూ.లక్ష కోట్ల అవినీతి అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడిన అడ్డగోలు మాటలపై హెచ్ఎండిఏ పరువు నష్టం కేసు వేసింది. ఇప్పటికీ ఆ కేసు అలాగే ఉంది. ముఖ్యమంత్రి ఓఆర్ఆర్‌పై అనేకసార్లు కుంభకోణం అని మాట్లాడారు. మరి ఆ లీజును ఎందుకు రద్దు చేయడం లేదన్నారు. రేవంత్ రెడ్డి మున్సిపల్, హోంశాఖ మంత్రిగా ఉన్నారు. ఇలాంటి సందర్భంలో సిట్ ద్వారా తన పరిధిలో ఉన్న అధికారులతో వాస్తవాలు ఎలా బయటకు వస్తాయి. తన సొంత శాఖ అధికారులతో దర్యాప్తు చేస్తే నిజాలు ఎలా బయటకు వస్తాయో రేవంత్ చెప్పాలి. అందుకే ఓఆర్ఆర్ లీజును వెంటనే రద్దుచేసి.. సిట్టింగ్ జడ్జితో కానీ రిటైర్డ్ జడ్జితో కానీ నిష్పాక్షిక విచారణ జరిపించాలి. ఒకవేళ కుంభకోణం జరిగి ఉంటే ఆయాచితంగా లబ్ధి జరిగిన కంపెనీని కాంట్రాక్టు ఎందుకు రద్దు చేయడం లేదు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించకుంటే ఇది మరొక రాజకీయ కక్ష సాధింపు కేసు అని ప్రజలు అనుకుంటారు. న్యాయమూర్తి ఏర్పాటు చేసే బృందం జాతీయ రహదారుల సంస్థ విధానాలను అధ్యయనం చేయాలని కూడా సూచిస్తాం. మాపై ఆరోపణలు చేసి కక్ష సాధింపుల కోసం మాత్రమే పరిమితం కాకుండా వాస్తవాలు తెలిసేలా మాట్లాడాలి. కోకాపేట భూములపై రూ.10 వేల కోట్ల కుంభకోణం అంటున్నారు. స్కామ్ అయితే ఆ భూముల అమ్మకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి' అన్నారు. ఎమ్మెల్యేలకు శిక్షణ ఇచ్చి స్పీకర్, ప్రతిపక్ష సభ్యులపైకి వాటర్ బాటిళు ,పేపర్లు విసరడం ఎలా అని శిక్షణ ఇచ్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. దళితుడు అంటూ పదే పదే చెప్పడం స్పీకర్ గౌరవాన్ని తగ్గించేలా చేయడమేనన్నారు.

## బీజేపీ వాళ్లు దేవుడిని మొక్కి పబ్లిసిటీ చేసుకుంటారు..



హైదరాబాద్,బీజేపీ వాళ్లు దేవుడిని మొక్కి పబ్లిసిటీ చేసుకుంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా కి రాహుల్ గాంధీ కి తేడా ఉందని తెలిపారు.రాహుల్ గాంధీ రోజు దేవుడిని మొక్కుతారు కానీ పబ్లిసిటీ చేసుకోరు కానీ.. బీజేపీ వాళ్లు దేవుణ్ణి మొక్కి పబ్లిసిటీ చేసుకుంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం అంటే దేశ ప్రజలకు ఒక ధైర్యం ఒక కవచం అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే మోడీ అయినా అమిత్ షా అయినా పదవులు అనుభవిస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ కు రాజ్యాంగ నిర్మాణానికి ప్రోత్సహించింది.. ఇచ్చింది జవరహర్ లాల్ నెహ్రూ.. దాన్ని కాపాడడానికి అహర్నిశలు కృషి చేస్తున్నది నెహ్రూ ముని మనవడు రాహుల్ గాంధీ అన్నారు.దేశ ప్రజలు ఈరోజు ప్రశాంతంగా జీవిస్తున్నారు అంటే అంబేద్కర్ రాజ్యాంగ ఫలితమే అన్నారు. అది మార్చాలని బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు. అందుకే రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణకు పోరాటం చేస్తున్నారు దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయ కుట్ర చేసి రాహుల్ గాంధీనీ గత సంవత్సారం పార్లమెంట్ లో ఉండకుండా కుట్రలు చేశారని తెలిపారు. ఇప్పుడు కూడా రాహుల్ గాంధీని పార్లమెంట్ కి రాకుండా దాడి చేసి అడ్డుకుంటున్నారని జగ్గారెడ్డి మండిపడ్డారు. అయిన అంబేద్కర్ ని అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పే వరకు రాహుల్ గాంధీ పోరాటం ఆపరని తెలిపారు. రాహుల్ గాంధీ ఏ పిలుపు నిచ్చిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అంబేద్కర్ ను కేంద్ర మంత్రి అమిత్ షా ను అవమినిచిన విధానం పై రాహుల్ గాంధీ గళం విప్పారని తెలిపారు.పార్లమెంట్ నిండు సభలో అంబేద్కర్ ను అవమానించేల అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొనే వరకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని అన్నారు. చట్టాలు, న్యాయాలు అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఉన్నాయని తెలిపారు. బీసీలుగా చెప్పుకొనే మోదీ అమిత్ షా కూడా అంబేద్కర్ రాజ్యాంగం వల్లే పదవులు పొందారన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు తీవ్రంగా కాంగ్రెస్ ఖండిస్తున్నా మని తెలిపారు. దేశ ప్రజల భావాలు దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని జగ్గారెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీ బాధ్యత గాంధీ, నెహ్రూ అడుగుజాడల్లో నడవటం అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం వేరు భగవంతుడు వేరన్న విషయం అమిత్ షా గుర్తించాలని తెలిపారు. అమిత్ షా కి బీజేపీ, రాహుల్ గాంధీకి తేడా.. రాహుల్ గాంధీ దేవుని మొక్కుతాడు పబ్లిసిటీ చెయ్యరన్నారు. కానీ బీజేపీ దేవుడిని మొక్కేదే పబ్లిసిటీ చేస్తారన్నారు. దేవుడు అనేది నమ్మకం ధైర్యం.. భగవంతుడు అనేది వ్యక్తిగత విషయం అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ పిలుపుకు సిద్ధంగా ఉంటారన్నారు.

## భారత్ జోడో యాత్రలో "అర్బన్ నక్సల్స్" పాల్గొన్నారు



ముంబై: లోక్ సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జరగిన భారత్ జోడో యాత్రలో "అర్బన్ నక్సల్స్" సంస్థలు పాల్గొన్నాయని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సంచలన ఆరోపణలు చేశారు.నవంబర్ 15వ తేదీన ఖాట్మండులో జరిగిన రహస్య సమావేశంలో ఈవీఎంలను వ్యతిరేకించడంతో పాటు మహారాష్ట్ర, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్లను ప్రవేశ పెట్టడం లాంటి అంశాలపై ప్రధానంగా చర్చించారని అసెంబ్లీ సమావేశాల్లో ఆరోపించారు. అలాగే, ఆర్థిక రాజధాని ముంబైలో అశాంతిని ప్రేరేపించడానికి అనేక కుట్రలు చేశారని తెలిపారు. ఇక, ఎన్నికల్లో టెర్రర్ ఫండ్స్ వినియోగంపై యాంటీ టెర్రరిజం స్క్వాడ్ చేసిన విచారణలో భారత ఎన్నికలలో విదేశీ జోక్యానికి గల ఆధారాలు ఉన్నాయని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ చెప్పారు.ఇక, కాంగ్రెస్-ఎన్సీపీ ప్రభుత్వ హయాంలో హోంమంత్రి ఆర్ఆర్ పాటిల్ ఆధ్వర్యంలో ఫ్రంటల్ ఆర్గనైజేషన్‌లుగా కొనసాగుతున్న 40 సంస్థలు.. లోక్‌సభ ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొన్నాయని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తెలిపారు. అలాగే, 2014లో మన్మోహన్ సింగ్ సర్కార్ హయాంలో లోక్‌సభలో 72 ఫ్రంటల్ ఆర్గనైజేషన్‌ల పేర్లను ప్రస్తావించిందన్నారు. ఇక, వాటిలో 7 సంస్థలు భారత్ జోడో యాత్రలో భాగమేనని పేర్కొన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి (ఎంవీఎ) కోసం ఈ సంస్థలు ప్రచారం చేశాయన్నారు. అర్బన్ నక్సలిజాన్ని ఎదుర్కోవటానికి మహారాష్ట్ర స్పెషల్ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ 2024ని అసెంబ్లీలో మహాయుతి ప్రభుత్వం సమర్పించింది.

## కేటీఆర్ అరెస్ట్ జరిగితే కారు స్టీరింగ్ ఆ ఇద్దరిలో ఎవరికి..?

హైదరాబాద్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోందా? ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏ క్షణంలోనైనా అరెస్ట్ తప్పదా? అదే జరిగితే గులాబీ పార్టీని లీడ్ చేసేదెవరు? ఇప్పుడీ కొశ్చన్ బీఆర్ఎస్ క్యాడర్‌ను కలవరపెడుతోంది. కేటీఆర్ అరెస్ట్ నిజమైతే.. కారు స్టీరింగ్‌ను కవిత చేతిలో పెడతారా.. లేదంటే హరీశ్‌రావుకు అప్పగిస్తారా..



### కారు స్టీరింగ్ ఎవరికి అప్పగిస్తారంటూ చర్చ..

అధికారంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నప్పుడు వేయి ఏనుగుల బలంతో కనిపించేది. కానీ పవర్ స్టీరింగ్ చేజారినప్పటి నుంచి కారు పార్టీకి ఎడ తెగని కష్టాలు మొదలయ్యాయి. అసలే వలసలతో గులాబీ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఇంత జరుగుతున్నా గులాబీ బాస్ కేసీఆర్ సైలెంట్‌గా ఉన్నారు. ఇటువంటి సమయంలో బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తప్పేలా లేదు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అరెస్ట్ ఖాయమనే వార్త పొలిటికల్ సర్కిళ్లలో చక్కర్లు కొడుతోంది. ఇదే నిజమైతే.. కారు స్టీరింగ్ ఎవరికి అప్పగిస్తారంటూ చర్చ మొదలైంది.ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ నుంచి ప్రభుత్వానికి గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. దీంతో %ూ%1గా కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చి.. వ్యక్తిగతంగా విచారణ చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఆ తర్వాత పరిస్థితులను బట్టి కేటీఆర్‌ను అరెస్ట్ చేయవచ్చన్న చర్చ జోరుగా సాగుతోంది. అంతేకాదు అరెస్ట్ ఖాయమని కేటీఆర్‌తో సహా బీఆర్ఎస్ నేతలందరు మానసికంగా ప్రిపేర్ అయిన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్.. విశ్రాంతి తీసుకుంటున్నారు. త్వరలో అమెరికాకు కూడా వెళ్లనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ టైమ్‌లో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే పార్టీ పరిస్థితి ఏంటనే టెన్షన్ అటు నేతల్లో, ఇటు కేడర్‌లో మొదలైందంట.కేటీఆర్‌కు ప్రత్యామ్నాయంగా ఆయన సోదరి ఎమ్మెల్సీ కవిత, బావ హరీశ్ రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఆ ఇద్దరూ పార్టీని సమర్ధవంతంగా లీడ్ చేయగలరని అధినేత కేసీఆర్ భావిస్తున్నారని గులాబీ పార్టీ ఇన్నర్ టాక్. అందుకే కొంత కాలంగా సైలెంట్‌గా ఉన్న కవితను మళ్లీ రంగంలోకి దింపారని తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఓ వైపు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూనే, మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం మొదలుపెట్టారు కవిత.

### అన్ని విషయాల్లోనూ యాక్టీవ్‌గా కవిత..


బీఆర్ఎస్ వ్యూహంలో భాగంగానే కవిత అన్ని విషయాల్లోనూ యాక్టీవ్‌గా కనిపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న మండలి సమావేశాల్లో కవిత ప్రతిపక్ష పాత్రలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతి అంశంలో ప్రశ్నిస్తూ.. అవకాశం దొరికినప్పుడల్లా కార్నర్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇదే సమయంలో మరో ముఖ్య నేత హరీశ్‌రావు సైతం పార్టీలో కీలక పాత్ర పోషించబోతున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే అసెంబ్లీలో కేటీఆర్‌కు బదులు హరీశ్‌రావు ఎక్కుగా మాట్లాడుతున్నారని చెబుతున్నారు. అధికార పక్షానికి ధీటుగా సమాధానాలు ఇస్తూ చెలరేగిపోతున్నారు.మొత్తానికి కేటీఆర్ అరెస్ట్ ఐతే పార్టీ నేతలు, క్యాడర్ నైరాశ్యంలోకి వెళ్లకుండా ప్రత్యమ్నాయ మార్గాలతో బీఆర్ఎస్ హైకమాండ్ సిద్ధంగా ఉందని తెలుస్తోంది. ఇక కవితకు స్టీరింగ్ అప్పగిస్తే.. ఎలా డీల్ చేస్తుందనే డైలామా కూడా కొందరు నేతల్లో కనిపిస్తుంది. మరి గులాబీ బాస్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

## కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ కుట్ర



హైదరాబాద్, డిసెంబర్ 20 : కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసి బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ నడిచే సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని చెప్పారు. ఫార్ములా-ఈ కార్ రేస్ అంశంలో స్పీకర్ చాంబర్‌లో కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఫార్ములా-ఈ కార్ రేస్ అంశంలో రకరకాల లీకులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఎలాంటి తప్పు చేయలేదన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఫార్ములా-ఈ రేస్ నిర్ణయం తీసుకున్నామన్నారు. తాము తప్పు చేశామంటున్నారని, సభలో చర్చించి అదేదో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము చేసింది ఎందుకు తప్పుకాదో ఈ సభ ద్వారా మేం కూడా ప్రజలకు చెబుతాం. మీరు పెట్టింది అక్రమ కేసు కాకుంటే ఈ సభలో చర్చించాలన్నారు. తాము తప్పు చేయలేదని.. రాష్ట్రం కోసం చేశామని కేటీఆర్ చెప్పారన్నారు. అక్రమ కేసు పెట్టినప్పుడు కేటీఆర్‌కు చెప్పుకునే అవకాశం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ 420 హామీలపై నిలదీస్తున్నందుకు, లగచర్ల రైతుల తరఫున పోరాటం చేస్తున్నందుకు కేటీఆర్‌పై కేసు పెట్టారని విమర్శించారు. ఈ క్రమంలో సభ సజావుగా నడిచేందుకు సహకరించాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు. అయితే ఫార్ములా-ఈ రేస్ విషయంలో స్పష్టమైన హామీ ఇస్తే సహకరిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. అది ఒక సభ్యుడికి సంబంధించ అంశమని, ముందు బిల్లులపై చర్చిద్దామని స్పీకర్ అన్నారు. అందుకు ఒప్పుకోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫార్ములా-ఈ కార్ రేస్‌పై చర్చకు పట్టుపట్టారు. భూ భారతి బిల్లుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చర్చను ప్రారంభించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం ముందు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో సభను స్పీకర్ వాయిదా వేశారు.

## కేసులు ఉపసంహరించుకునే వరకూ పోరాడుతాం...




హైదరాబాద్, డిసెంబర్ 20: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకునే వరకు పోరాడుతామని మండలిలో విపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. కేటీఆర్ మీద పెట్టిన అక్రమ కేసు తీవ్రంగా నిరసన తెలుపుతున్నామని, దానిపై సభలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని, కేటీఆర్ తన శక్తి మేరకు ప్రపంచ స్థాయి ఫార్ములా-ఈ రేస్ హైదరాబాద్ తెచ్చారని వెల్లడించారు. శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్ కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులు పెట్టేలా ఈ రేస్ చేపట్టారన్నారు. మొదటి రేసు విజయవంతమైందని, రెండో రేసుని ప్రభుత్వం ఆపేసిందని చెప్పారు. హైదరాబాద్‌ను సర్వనాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు. ఇప్పటికే కేటీఆర్ అన్ని వివరాలు చెప్పారని, ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదని స్పష్టం చేశారు. చాలా పారదర్శకంగా చెల్లింపులు జరిగాయని వెల్లడించారు. ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతునందుకే ఈ అక్రమ కేసు పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో భయానక వాతావరణం కొనసాగుతున్నదని, అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ బిడ్డలకు పోరాటాలు కొత్తకాదని చెప్పారు. ఎలాంటి కేసులైన ధైర్యంగా ఎదుర్కొంటారని స్పష్టం చేశారు. కేటీఆర్‌ప పెట్టిన కేసు అక్రమమని మాజీ మంత్రి మహమూద్ అలీ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఈ రేస్ తెచ్చారని తెలిపారు. అనుకున్న దానికంటే ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. హైదరాబాద్ ఇమేజ్ మరింత పెంచేందుకు ఫార్ములా-ఈ రేస్ తెచ్చారని చెప్పారు. కేటీఆర్ మీద కేసులు పెట్టడం కాదని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రేవంత్ రెడ్డికి సూచించారు.

## జేపీసీకి జమిలి బిల్లు.. లోక్‌సభలో తీర్మానం ఆమోదం




న్యూఢిల్లీ: ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీలకు ఎన్నికలునిర్వహించే అంశంపై రూపొందిన జమిలి బిల్లును పార్లమెంటరీ స్థాయి సంఘానికి పంపాలని ఇవాళ లోక్‌సభ తీర్మానం పాస్ చేసింది. సభను నిరవధికంగా వాయిదా వేయడానికి ముందు రెండు బిల్లులను జేపీసీకి పంపేందుకు తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించిం ది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అయితే రెండు రోజుల క్రితం జమిలి ఎన్నికల బిల్లుకు లోక్‌సభలో ఆమోదం దక్కిన విషయం తెలిసిందే. అయితే పార్లమెంటరీ స్థాయి సంఘంలో ఉండే సభ్యుల వివరాలను పంపించాలని రాజ్యసభను మంత్రి కోరారు.సంయుక్త పార్లమె ంటరీ స్థాయి సంఘం కమిటీలో మొత్తం 39 మంది ఎంపీలు ఉంటారు. దాం ట్లో 27 మంది లోక్‌సభ, 12 మంది రాజ్యసభ సభ్యులు ఉండనున్నారు. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పీపీ చౌదరీ, ప్రియాంకా గాంధీలు లోక్‌సభ నుంచి ఆ కమిటీలో ఉన్నారు. జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులపై జేపీసీలో చర్చిస్తారు. ఓ బిల్లు కోసం మాత్రం రాజ్యాంగ సవరణ అవసరమని నిపుణులు చెబుతున్నారు.

### ఉభయసభలు నిరవధిక వాయిదా

పార్లమెంట్‌లో శీతాకాల సమావేశాలు నేటితో (శుక్రవారం) ముగిశాయి. విపక్ష సభ్యుల ఆందోళనల నేపథ్యంలో ఉభయసభలను నిరవధికంగా వాయిదా వేశారు. అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై విపక్ష ఎంపీలు నిరసన వ్యక్తం చేస్తుండగానే స్పీకర్ ఓం బిర్లా లోక్ సభ ను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఆ సమయంలో ప్రధాని మోదీ కూడా సభలో ఉన్నారు.వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీలో 12 మంది రాజ్యసభ సభ్యులకు చోటు

## సంపాదకీయం

శనివారం 21-12-2024

# అంబేద్కర్ కేంద్రంగా రాజకీయ దుమారం

అగ్రవర్ణ పార్టీగా, రాజ్యాంగం అంటే గౌరవం లేని పార్టీగా ముద్రపడిన భారతీయ జనతా పార్టీ రంగు ఎట్టకేలకు బయటపెట్టుకుంది. పార్లమెంట్ సాక్షిగా సాక్షాత్తు హోం మంత్రి అమిత్ షా ఆరెస్సెస్ ప్రతినిధిగా మారిపోయారు. అంటూ ప్రతిపక్షాలు మాటల తూటాలను సంధిస్తున్నాయి. అంబేద్కర్‌ను ప్రస్తావిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. రాజ్యాంగ వజ్రోత్సవాలపై రాజ్యసభలో రెండు రోజుల చర్చకు మంగళవారం ఆయన బదులిచ్చారు. ఆ సందర్భంగా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ అంబేద్కర్ ప్రస్తావన తెచ్చారు. 'అంబేద్కర్, అంబేద్కర్ అనడం వాళ్లకు ఇప్పుడో ఫ్యాషనైపోయింది. అన్నిసార్లు దైవనామ స్మరణ చేస్తే కనీసం ఏడు జన్మల దాకా స్వర్గమన్నా దక్కేది' అంటూ ఎద్దేవా చేశారు. అంబేద్కర్‌ను పదేపదే అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌ది. ఇప్పుడు అంబేద్కర్ పేరును ఓటుబ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారు. అంటూ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. అయితే అమిత్ షా చేసిన 'అంబేద్కర్ – దైవ నామస్మరణ' పోలిక తీవ్ర విమర్శలకు దారితీసింది. బుధవారం జాతీయ రాజకీయాలు వాటిచుట్టే తిరిగాయి. దీనిని కాంగ్రెస్ అవకాశంగా మార్చుకుంది. రాజ్యాంగ నిర్మాతనే గాక దేశంలోని దళితులందరినీ అమిత్ షా తీవ్రంగా అవమానించారని కాంగ్రెస్‌తో పాటు విపక్షాలన్నీ మండిపడ్డాయి. ఆయన తక్షణం బహిరంగంగానూ, పార్లమెంటులోనూ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఓ అడుగు ముందుకేసి, షా తక్షణం రాజీనామా చేయాల్సిందే. లేదంటే ప్రధాని మోదీయే ఆయన్ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పట్ల మోడీ ఏమాత్రం గౌరవమున్నా బుధవారం అర్ధరాత్రిలోపు ఈ పని చేయాలి అంటూ అల్టిమేటం జారీ చేశారు. అయితే, అందుకు భిన్నంగా ప్రధాని మోడీ తన ట్వీట్లలో హోం మంత్రిని వెనకేసుకొచ్చారు. ఎప్పటిలాగే కాంగ్రెస్ మీద మండిపడ్డారు. బీజేపీ అహంభావ ధోరణికి, అంబేద్కర్‌పై వారికున్న ద్వేషానికి అమిత్ షా వ్యాఖ్యలు అద్దం పట్టాయని ఖర్గే మండిపడ్డారు. అంబేద్కర్‌కు, రాజ్యాంగానికి ఏమాత్రం గౌరవం ఇవ్వొద్దని మనుస్మృతి సిద్ధాంతాన్ని ఆచరించే బీజేపీ, ఆరెస్సెస్ నిర్ణయించుకున్నాయని ఆరోపించారు. మనుస్మృతికి చోటివ్వలేదంటూ రాజ్యాంగ ప్రతిని, అంబేద్కర్ దిష్టి బొమ్మలను తగలబెట్టిన చరిత్ర బీజేపీది అని ఆరోపించారు. ఉభయ సభలు వాయిదా పడ్డాక పార్లమెంటు ప్రాంగణంలో విపక్షాలన్నీ అమిత్ షా వ్యాఖ్యలపై ఆందోళనకు దిగాయి. నేతలంతా నల్లజెండాలు, ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకతో పాటు తృణమూల్, ఆప్, ఆర్జేడీ, ఎస్పీ, శివసేన (యూబీటీ), వామపక్షాల నేతలు పాల్గొన్నారు. అమిత్ షా ఇలాగే మాట్లాడితే దేశమంతటా అగ్గి రాజుకుంటుందని ఖర్గే హెచ్చరించారు. కాగా, అమిషా వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా నిరసనలకు దిగింది కాంగ్రెస్. అన్ని రాష్ట్రాలు, జిల్లాల్లోని తమ పార్టీ ప్రధాన కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టింది. మరోవైపు, తన వ్యాఖ్యలను ప్రతిపక్షాలు వక్రీకరించాయని అమిత్ షా వివరణ ఇచ్చారు. అయితే ఇలాంటి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ చేసి ఉంటే బీజేపీ నేతలు ఏ రేంజ్ లో రాజకీయ దుమారం లేపేవారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ రాహుల్ గాంధీ ఏ మాట్లాడినా అందులోంచి ఏదో ఒక మాటను పట్టుకుని నానా యాగీ చేసిన చరిత్ర బీజేపీకి లేదా? ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించిందే అనుకుందాం..ఇలాంటి రాజకీయాలు మొదలుపెట్టిందే బీజేపే అంటే కాదనగలమా? కనుక, ఏ రాజకీయ పార్టీ అయినా ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టే అవకాశం కోసమే చూస్తుంది. ఇప్పుడు విపక్షాలు అదే పని చేస్తున్నాయి. అంబేద్కర్ విషయంలో గతంలో నెహ్రూ హయాంలో ఏం జరిగిందో ఈ తరానికి తెలియకపోవచ్చు. కానీ ప్రజలకు ఇప్పుడు జరుగుతున్నది మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని బీజేపీ పెద్దలు గుర్తించాలి. ఏదేమైనా సున్నితమైన అంశంపై మాట్లాడే సందర్భంలో కేంద్రం హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తోంది. సాధారణంగా విపక్షాల విమర్శలు, ఆరోపణలను ప్రధానీ, హోం మంత్రి ఏ మాత్రం పట్టించుకోరనే భావన ప్రజల్లో నెలకొని ఉంది. మణిపూర్ అల్లర్ల పైనే ప్రధాని చాలా కాలం వరకు స్పందించలేదు. మొక్కుడి స్టేట్ మెంట్ ఇచ్చి సరిపెట్టారు. అలాంటి మోడీ కూడా ఇప్పుడు స్పందించాల్సి వచ్చింది. ఇక అమిత్ షా ఏకంగా మీడియా ముందుకు వచ్చి స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. దీనిని బట్టి విషయం ఎంత సున్నితమైనదో అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే విషయం రాజ్యాంగ రచయిత కు సంబంధించినది కాబట్టి. దేశంలోని వర్గాలు పూజ్యనీయులుగా చూడాల్సిన వ్యక్తి. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఇదే ఎజెండా. అంబేద్కర్ ను అమిత్ షా అవమానించారని చెప్పి విమర్శలు చేయడం. దళిత నేతలతో ఉద్యమాలు చేయించడం. అయినా అమిత్ షా వంటి నేతకు అంబేద్కర్ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే రాజకీయం ఎలా ఉంటుందో తెలియదా.. తెలిసి కూడా మాట్లాడతారా?.

# యువత చేతిలోనే దేశ భవిష్యత్..కష్టపడితేనే విజయం సొంతం



కుప్పం, యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని.. కష్టపడితే విజయం సొంతమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. రెండోరోజు కుప్పం పర్యటనలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఆమె ముఖాముఖి నిర్వహించారు. అంతకుముందు కళాశాల ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోషకరమన్నారు. విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చని చెప్పారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే సీఎం చంద్రబాబే తనకు స్ఫూర్తి అన్నారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి చదివిస్తారని.. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితమయ్యేవాళ్లని.. ఆ తర్వాత పరిస్థితులు మారాయని చెప్పారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ మహిళలు ముందున్నారన్నారు. విద్యార్థులను చూస్తుంటే తనకు కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయని భువనేశ్వరి అన్నారు. 'నేనూ మీలాగే సరదాగా గడిపాను. కాలేజ్ డేస్ లైఫ్ అంతా గుర్తుంటాయి. నేను చదువుకుంటున్న సమయంలో 19 ఏళ్లకే పెళ్లి చేశారు. నాకు ఆ వయసులో ఏమీ తెలీదు. నా భర్త చంద్రబాబు నాపై నమ్మకంతో హెరిటేజ్ బాధ్యతలు అప్పగించారు. ఒక ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేశాను. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థానాలకు వెళ్లాలి. ఆటపాటలతో పాటు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. విజయం ఊరికే రాదు.. కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలబడదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తోందన్నారు. 'వారి స్వలాభం కోసం చాలా మంది మిమ్మల్ని టెంప్ట్ చేస్తారు. చాలా జాగ్రత్తగా ఉండాలి. రోల్ మోడల్ పెట్టుకోవాలి' అని విద్యార్థులకు సూచించారు. ప్రతి పురుషుని సక్సెస్ మహిళతోనే ముడిపడి ఉంటుందన్నారు. 'కాలేజ్ డేస్ గుర్తుకు వస్తున్నాయి. ఆషామాషీగా వెళ్లి మీరందరూ చేసేదే నేను కూడా కాలేజ్‌లో చేసేదాన్ని. మిమ్మల్ని చూసి గర్వంగా ఉంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అవర్ ఆంధ్రప్రదేశ్ లీడర్ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మీ హక్కుకోసం నడవాలి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకోసం సంపాదిస్తున్నారు. అది ఈజీ కాదు. హార్డ్ వర్క్. ఏదీ ఫ్రీగా రాదు. కష్టంతోనే వస్తుంది. బాలికలకు పట్టుదల, ధైర్యం, మీమీద నమ్మకం ఉండాలి. పెళ్లి అయ్యేదాకా ఒకటి, తర్వాత మరొకటి. రాజకీయాల్లో బిజినెస్‌లో నన్ను నేను లాక్కుని ముందుకు వెళ్లాను. మన ధైర్యం మనకుండాలి' అని వెల్లడించారు.'ముందు నందమూరి కుమార్తెను.. బాబు భార్య సెకండ్. ఒక మహిళగా నేనేమిటి అనేది నాకు తెలుసు. మనందరిలోనూ ఆ శక్తి ఉంది. ఫోకస్ పనిలోపెడితే ముందుకు వెళ్ళచ్చు. హౌస్ వైఫ్ ఉన్నప్పుడు హెరిటేజ్ చూసుకోమన్నారు. నాకే ఏమీ తెలియదు. ఎండీగా బాధ్యతలు ఇచ్చారు. అందరినీ ఒకటే అనుకున్నాను. జీవితాలు బాగుంటాయి. హార్డ్ వర్క్ మీద నమ్మకం పెట్టాలి. నాన్నకంటే గొప్పవాడివి కావాలి. చేయకపోతే నీ ఫ్యూచర్ ఆగుతుంది అని నా కుమారునికి చెప్పా. మీ భవిష్యత్తు నీ చేతిలో ఉంది. ఎవరూ రారు. బద్ధకం ఉంటే జీవితంలో ఎదగలేరు. మీరే ఫ్యూచర్ లీడర్స్, ఏ రంగంలోనైనా. డిసిప్లిన్ ముఖ్యం. నాకు డిసిప్లిన్ ఎక్కువ. స్టిక్ట్ర్ నెస్ లేకపోతే నేను ముందుకు వెళ్లలేను. ఉద్యోగాలకు, ఆర్గనైజేషన్ టీమ్ వర్క్ ఉండాలి. అందరూ మనమే అంటేనే భవిష్యత్తు. సంతోషంగా కార్యక్రమం చేపట్టాలి. జీవితంలో టీచర్స్‌ను మరచిపోవద్దు. రెస్పెక్ట్ ఇవ్వాలి వారికి. అందరిలో ఉంటాయి తప్పులు. ఒక వేలు చూపిస్తే 4 వేళ్ళు మనల్ని చూపిస్తాయి. ఇవన్నీ ఎదుర్కొన్నాను నేను. వ్యాపారం, ఉద్యోగం అన్నింటిలోనూ ఆడపిల్ల దేనిలోనూ తక్కువకాదు. నా జీవితంలో చూస్తున్నాను. సోషల్ మీడియా, యూట్యూబ్ మిమ్మల్ని మీ కుటుంబం నుంచి దూరం చేస్తుంది. కుటుంబానికి ఇంపా÷–ట్ౖగ÷న్స్ ఇవ్వండి. ఫోన్లు, సోషల్ మీడియా కుటుంబాలకు దూరం అవుతున్నారు' అని తెలిపారు. 'మా నాన్న నందమూరి తారకరామారావు పాలు అమ్మి వారి తల్లిదండ్రులకు హెల్ప్ చేసేవారు. అలానే చదువుకున్నారు. చంద్రబాబు కూడా కిలోమీటర్లు నడిచి, స్ట్రీట్ లైట్స్ కింద చదివేవారు. నా కొడుకు లోకేష్‌కు చెప్పాను, ఏదీ ఫ్రీగా రాదు అని. మొదట తల్లిదండ్రులు, గురువులు గౌరవించాలి. మిమ్మల్ని మోటివేట్ చేయాలని వచ్చాను. రాజకీయంగా కాదు. లోకేష్‌కు ఏది చెప్పానో అదే మీకు చెప్పాలని వచ్చాను. ఒక తల్లిగా వచ్చాను' విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి పేర్కొన్నారు. నా కుమారుడు లోకేశ్‌కి అదే చెప్పేదాన్ని అని అన్నారు. చంద్రబాబు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారని.. ప్రజలకు సేవ చేయాలని ఆయన తపిస్తారని భువనేశ్వరి అన్నారు. ఇప్పుడు స్వర్ణాంధ్ర–విజన్ 2047 లక్ష్యంతో ముందుకెళుతున్నారని చెప్పారు. 'పేదరికం లేని సమాజమే చంద్రబాబు లక్ష్యం. ఆయన్ను సొంత బిడ్డగా భావిస్తూ ప్రేమాభిమానాలు చూపిస్తున్న కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం మేం తీర్చుకోలేం. రాబోయే ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మాటిస్తున్నాను' అని భువనేశ్వరి అన్నారు. అంతకుముందు శాంతిపురం మండలం శివపురం వద్ద సొంత ఇంటి నిర్మాణాన్ని భువనేశ్వరి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్, పెద్ద ఎత్తున తెదేపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# 'స్వర్ణాంధ్ర విజన్-2047' డాక్యుమెంట్ - అరచేతిలో వైకుంఠమా?

అమరావతి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఆవిష్కరించిన 'స్వర్ణాంధ్ర విజన్–2047' డాక్యుమెంట్ .. నియో లిబరల్ విధానాలు మరింత త్వరితగతి అమలుకు రోడ్ మ్యాప్. అడ్డూ అదుపు లేని కార్పొరేట్ దోపిడీకి రెడ్ కార్పెట్. వికసిత భారత్ నిర్మాణం కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన 'విజన్–2047'లో భాగంగా రాష్ట్రంలోనూ తీసుకొచ్చామని చంద్రబాబు, కూటమి నేతలు ప్రకటించారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రతిపాదించిన విజన్‌లో అణువణువూ మతతత్వ–కార్పొరేట్ విధానాల కలబోత కాగా.. అందులో భాగమే తమ 'కల' అంటున్నారు చంద్రబాబు. ప్రజలందరికీ సంపద, ఆరోగ్యం, సంతోషం అందించడమే లక్ష్యమని చెబుతున్నారు. పేదరికం లేని సమాజం, ఉపాధి– ఉద్యోగ కల్పన, నైపుణ్యం–మానవ వనరుల అభివృద్ధి, ఇత్యాది పది సూత్రాలు తమ విజన్‌కు ప్రాతిపదికగా పేర్కొన్నారు. 2047 నాటికి అందరికీ అక్షరాస్యత, 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 42 వేల డాలర్ల తలసరి ఆదాయం, 60 శాతానికి పట్టణ జనాభా, రెండు శాతానికి నిరుద్యోగిత రేటు తగ్గింపు, 85 సంవత్సరాల సగటు ఆయు ప్రమాణం, 450 బిలియన్ డాలర్ల ఎగుమతులు లక్ష్యాలుగా ప్రకటించారు. ఈ 'కలలు' ఆకర్షణీయంగానే కనిపిస్తున్నప్పటికీ వాటి సాధనకు ఎంచుకున్న విధానాలే సదరు కలలను కల్లలు చేస్తాయి.రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పి–4 విధానాన్ని తారకమంత్రంగా జపిస్తోంది. ఇప్పటి వరకు మూడు 'పి' లు? పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) వాడుకలో ఉంది. కొత్తగా పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపిపి)? నాలుగు 'పి' ల ఫార్ములా తెర మీదికి తెచ్చారు. అందులో భాగంగానే విజన్ డాక్యుమెంట్ విడుదల వేదికపై నుంచి ఎక్కడ పరిశ్రమ వస్తే అక్కడి రైతులు భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చినట్లున్నారు. దానర్థం కార్పొరేట్లు పరిశ్రమలు, ప్రాజెక్టులు పెడతారు. అందుకు కావాల్సిన భూములను రైతులు త్యజించాలన్నమాట. రైతుల భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేసే కుట్ర పి–4 సిద్ధాంతం వెనుక దాగుంది. ఇప్పటికే మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల భూములను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోనిటైజేషన్ పైప్‌లైన్ అంది. అడవులను, నదులను, సముద్రాలను, చివరికి జాతీయ రహదారుల, రైల్వే ట్రాక్‌ల వెంబడి భూములను సైతం కార్పొరేట్లకు అప్పగిస్తోంది.

# జమిలిపై కమలనాథుల వ్యూహం

న్యూఢిల్లీ,జమిలి ఎన్నికలపై తన లక్ష్యసాధన దిశగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ తొలి అడుగు వేసింది. 'ఒకే దేశం– ఒకే ఎన్నిక'కు సంబంధించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు అనుమతి సాధించడం ద్వారా చట్టపరమైన ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇది బిజెపి పదేళ్ల కల. గత రెండు దఫాలు పూర్తి మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కమలనాథులు ఈసారి మెజారిటీ మార్కును దాటలేక, భాగస్వామ్యపక్షాల మద్దతుతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చింది. అయినా జమిలి ఎన్నికలపై దూకుడును తగ్గించకపోవడం ఆశ్చర్యకరం. బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే విషయమై లోక్‌సభలో వాడివేడి చర్చ జరిగింది. జమిలి ఎన్నికల అమలు కోసం ఉద్దేశించిన బిల్లులు రాజ్యాంగ మౌలిక స్వభావంపై దాడి చేస్తున్నాయంటూ విపక్షాలు విరుచుకుపడగా, అబ్బే అలాంటిదేమీ లేదంటూ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ నమ్మబలికారు. జమిలి ఎన్నికల వల్ల రాజ్యాంగ మూల స్వరూపానికి గానీ, సమాఖ్య వ్యవస్థకు గానీ భంగం వాటిల్లదన్నారు. ఈ క్రమంలో విపక్ష సభ్యులు లేవనెత్తిన సందేహాలను ఆయన నివృత్తి చేస్తే బాగుండేది కానీ, కీలకమైన ప్రశ్నలకు సమాధానం దాటవేయడాన్ని బట్టి, బిల్లును ఎలాగైనా గట్టెక్కించడమే కమలనాథుల ఉద్దేశంగా కనిపిస్తోంది. 'కేంద్ర ప్రభుత్వం పడిపోతే రాష్ట్రప్రభుత్వం కూడా ఎందుకు పడిపోవాలి?, ప్రభుత్వం ఎన్నేళ్లు ఉండాలనే అధికారాన్ని ప్రజల చేతిలోంచి తప్పించి, ఎన్నికల సంఘానికి కట్టబెట్టడం సబబేనా?' అంటూ విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలు ఆలోచించదగినవే. సామదానభేదోపాయాలను ప్రయోగించి తాము అనుకున్నది సాధించుకోవడం బిజెపి పెద్దలకు వెన్నతో పెట్టిన విద్య. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలో మూడింట రెండొంతుల మంది ఆమోదం తప్పనిసరన్న సంగతి కేంద్రంలోని పెద్దలకు తెలియదనుకోవడం అవివేకం. లోక్‌సభలో జమిలి బిల్లుల ప్రవేశానికి తీర్మానం ప్రవేశపెట్టడం వెనుక వారి వ్యూహం వేరు. బిల్లులను సభలో ప్రవేశపెట్టేందుకు సాధారణ మెజారిటీ సరిపోతుంది. అందుకు మార్గాన్ని సుగమం చేసుకున్నారు. బిల్లులను సంయుక్త పార్లమెంటరీ సంఘానికి పంపించాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తాయన్నదీ కమలనాథులు ముందుగా ఊహించినదే. అందుకనే, అడిగినదే తడవు సరేనంటూ అధికారపక్షం తలూపింది. వాస్తవానికి రాజ్యాంగ సవరణ బిల్లును జెపిసికి పంపించాలంటూ మంత్రివర్గ సమావేశంలో ప్రధానమంత్రే స్వయంగా అభిప్రాయపడ్డారట. పారిశ్రామికవేత్త అదానీ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ సంఘం (జెపిసి)నియామకానికి విపక్షాలు పదేపదే డిమాండ్ చేసినా, సభను అనేక మార్లు స్తంభింపజేసినా ఒప్పుకోని



ప్రధాని అండ్ కో, జమిలి ఎన్నికల బిల్లుపై అడగకముందే అంగీకరించడం వెనుక ఆలోచన వేరు. సభలో బిజెపి అత్యధిక సీట్లు గల పార్టీ కాబట్టి ఆ పార్టీ సభ్యులే సంయుక్త పార్లమెంటరీ సంఘంలోనూ ఎక్కువ మంది ఉంటారు. అక్కడ వారి మాటే చెల్లుబడి అయ్యే అవకాశం ఉంటుంది. పైగా జెపిసి నివేదిక సమర్పించడానికి 90 రోజుల గడువు ఉంటుంది. ఈలోగా ఇతర పార్టీలకు గాలం వేయడానికి తమకు తగిన సమయం ఉంటుందన్న దూరాలోచనే జెపిసి నియామకానికి కారణంగా కనిపిస్తోంది. ఒకవేళ సకాలంలో మద్దతు కూడగట్టలేకపోతే జెపిసి గడువును పొడిగించే అవకాశం ఉండనే ఉంది. లోక్‌సభలో ఎన్‌డిఎకు ఉన్న బలం 293 మాత్రమే. రాజ్యాంగ సవరణ బిల్లుపై ఓటింగ్ నిర్వహించే రోజున సభలో పూర్తి సంఖ్యలో 543 మంది సభ్యులూ హాజరైతే ఎన్‌డిఎకు 362 మంది సభ్యుల మద్దతు అవసరమవుతుంది. అంటే, తమకు ఉన్నసభ్యులకంటే అదనంగా మరో 69 మంది మద్దతు అవసరమవుతుంది. మొన్నటి ఓటింగ్‌లో నలుగురు సభ్యులు కలిగిన వైసిపి కూడా ఈ బిల్లుకు మద్దతు తెలిపింది. ఇండియా కూటమిలో చేరని మరో ఆరు పార్టీలకు చెందిన తొమ్మిదిమంది ఎంపిలు జమిలి బిల్లును ప్రస్తుతానికి వ్యతిరేకించినా, వీరు చివరివరకూ అదే వైఖరికి కట్టుబడి ఉండకపోవచ్చు. మరో మూడు నెలల్లో ఇలాంటి మరికొన్ని పార్టీలను బిజెపి కూడగట్టదని అనుకోలేం. పైపెచ్చు ఇండియా కూటమిలో పొడసూపుతున్న విభేదాలు కూడా ఎన్‌డిఎకు కలసిరావచ్చు. ఇండియా కూటమి పక్షాలన్నీ ఏకతాటిపై నిలిచి జమిలి ఎన్నికల బిల్లును వ్యతిరేకించినా, జెపిసి నివేదిక సమర్పించేంత వరకూ ఈ ఐకమత్యం ఇలాగే ఉంటుందా లేక బిజెపి నేతల ప్రలోభాలకు లోనై జమిలి వైపు మొగ్గుచూపేవారు ఉంటారా అనేది వేచి చూడవలసిన అంశం.

# వైకాపా తీరుతో ఫైబర్‌నెట్ దివాళా

అమరావతి, వైకాపా ప్రభుత్వం తీరుతో ఏపీ ఫైబర్‌నెట్ (ఏపీఎస్ఎఫ్ఎల్) ప్రస్తుతం దివాళా అంచున ఉందని ఆ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. దర్శకుడు రాంగోపాల్ వర్మకు అప్పటి అధికారులు అక్రమంగా రూ.2.10కోట్లు చెల్లించారని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో జీవీ రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకు ఇంటర్నెట్ సేవలు అందించడమే లక్ష్యంగా 2016లో సీఎం చంద్రబాబు దీన్ని ప్రారంభించారన్నారు. 2019 నాటికి 24వేల కి.మీ మేర కేబుల్ వేసి 10లక్షల కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. ఇవాళ ఆ సంఖ్య 5లక్షలకు పడిపోయిందన్నారు. 'ఏపీ ఫైబర్‌నెట్ సంస్థలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. గత ప్రభుత్వం కేబుల్ ఆపరేటర్లను వేధింపులకు గురిచేసింది. అప్పటి ఎండీ మధుసూదన్ అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. వైకాపా నేతల అక్రమాలు బయటపడకుండా కీలక దస్త్రాలు మార్చేశారు. కీలక డాక్యుమెంట్లను వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డికి ఓ మహిళా ఉద్యోగి చేరవేశారు. మెను ఉద్యోగం నుంచి తొలగించాం. అనవసర ఖర్చులు తగ్గించుకుని నిధులు సమీకరించుకుంటాం. 'వ్యూహం' సినిమాన్ను ÷బైర్‌నెట్‌లో టెలికాస్ట్ చేసి అక్రమంగా దర్శకుడు రాంగోపాల్‌వర్మ (ఆర్జీవీ)కి చెల్లింపులు చేశారు. ఎక్కడా లేనివిధంగా అప్పటి అధికారులు వ్యవహరించారు. ఆ సినిమాకు 18 లక్షల వ్యూస్ వస్తే రూ.2లక్షలు చెల్లించాల్సి ఉండగా రూ.2.10 కోట్లు ఇచ్చారు' అని జీవీ రెడ్డి వివరించారు.

# కీలక నిర్ణయాలకు ఏపీ కేబినెట్ ఆమోదం

అమరావతి, ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో రూ. 24,276 కోట్ల విలువైన పనులకు పాలనాపరమైన అనుమతులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని నిర్మాణానికి హడ్కో ద్వారా రూ. 11 వేల కోట్లు రుణానికి, కేఎఫ్‌డబ్ల్యూ ఆర్థిక సంస్థ ద్వారా రూ. 5 వేల కోట్ల రుణానికి ఆమోదం వ్యక్తం చేసింది. పోలవరం ప్రాజెక్టు ఎడమ కాల్వ పనులకు మళ్లీ టెండర్లు పిలిచే ప్రతిపాదనకు, హంద్రీనీవా సుజల స్రవంతి రెండో దశ పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్‌కు అనుమతి నిస్తూ నిర్ణయం తీసుకుంది. వర్షకాలంలో భారీ వర్షాలకు నష్టపోయిన 10 జిల్లాలోని వరద ప్రభావిత బాధితులకు రుణాల రీ షెడ్యూల్‌పై, రైతులకు రుణాల రీషెడ్యూల్ కోసం స్టాంప్ డ్యూటీ మినహాయించే ప్రతిపాదనపై చర్చ కొనసాగింది. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలకు ఉచితంగా ఇచ్చే అంశం,ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించి నిధుల విడుదలపై చర్చ జరిగింది. ధాన్యం కొనుగోలు కోసం మార్క్‌ఫెడ్ ద్వారా వెయ్యి కోట్ల రుణానికి ఆమోదం వ్యక్తం చేసిన కేబినెట్ వెయ్యి కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారంటీకి ఆమోదం తెలిపింది . మంగళగిరి ఎయిమ్స్‌కు అదనంగా మరో 10 ఎకరాల భూమి కేటాయించడానికి నిర్ణయం తీసుకుంది.

# అమిత్‌షాకు మంత్రిగా కొనసాగే హక్కు లేదు

విజయవాడ, రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను కించపరిచేలా, దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. భారత రాజ్యాంగం రూపశిల్పి అయిన డాక్టర్ అంబేద్కర్ గురించి అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయడం గర్హనీయమన్నారు. దీనితో ఆయన మనువాద దృక్పథాన్ని బయటపెట్టారని మండిపడ్డారు. అమిత్ షాకు హోంమంత్రిగా కొనసాగే హక్కు లేదని సిపిఐ(యం) భావిస్తున్నదని పేర్కొన్నారు. ఇటువంటి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ప్రజాతంత్రవాదులు, మేధావులు, లౌకిక, సామాజిక వాదులు సంఘాలు నిరసనలు తెలియజేయాలని కోరారు.

# అంత ధీమా ఏంటో!

విజయవాడ:దీపం ఉండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలి అనే నానుడి అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు సరిగ్గా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇదే జరుగుతోంది. ఎందుకంటే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలై 11 మంది ఎమ్మెల్యేలకే పరిమితం కావడంతో ఓడిన కీలక, ముఖ్య నేతలు, సీనియర్లు, మాజీ మంత్రులు, ద్వితీయ శ్రేణి నేతలు, కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో క్యాడర్ సైతం జంపింగ్ చేసేస్తున్న పరిస్థితి. అయితే ఎవరున్నా, లేకున్నా జెండా మోసే కార్యకర్త, అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఎప్పటికీ పర్మినెంట్ అనే డైలాగ్‌ను గుర్తు చేసుకుంటూ క్యాడర్ ముందుకెళ్తున్నది. ఇదే క్రమంలో టీడీపీ, జనసేన పార్టీలు చేరికలతో హౌస్ ఫుల్ అవుతున్న పరిస్థితులు కూడా చూస్తూనే ఉన్నాం. ఇవన్నీ ఒక ఎత్తయితే వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నప్పటికీ ఈ పార్టీలోనూ చేరడానికి సీనియర్లు, మాజీలు రంగం సిద్ధం చేసుకుంటూ ఉండటం గమనార్హం. దీంతో అధినేత మాత్రం ఒకరు పోతే వంద మంది తయారు చేస్తానన్న ధీమాతో క్యాడర్‌ను కాపాడుకుంటూ, రానున్న ఎన్నికలకు సిద్ధం అంటూ ప్రజాక్షేత్రంలోకి వచ్చేస్తున్నారు.

### అవన్నీ మామూలే..

ఎన్నికల ముందు, ఫలితాల తర్వాత నేతలు జంపింగ్‌లు చేయడం పరిపాటిగా వస్తున్నదే. ఇది అన్ని రాజకీయ పార్టీల్లో ఉండేదే. ముఖ్యంగా 2014 ఎన్నికల్లో ఇక చాలు బాబోయ్ అనేంతలా 23 మంది సిట్టింగ్‌లు వైసీపీకి గుడ్ బై చెప్పేసి సైకిలెక్కేశారు. దీంతో ఇంకా వైసీపీ బతికి బట్ట కడుతుందా? అని చర్చించుకుంటున్న సమయంలో, ఐదేళ్లు తిరగక మునుపే వైసీపీలోకి అంతకుమించి నేతలు జంప్ అయిన పరిస్థితి. దీంతో సీన్ రివర్స్ అయినట్లు అయ్యింది. ఆఖరికి 2019 ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇవ్వాలో, ఎవర్ని పక్కనెట్టాలో కూడా దిక్కుతోచని స్థితి వైసీపీకి వచ్చి పడింది. పార్టీలు మార్పు, చేరికలు అని మామూలుగానే నడుస్తుంటాయ్. ఇవాళ ఈ పార్టీలో ఉన్న నేత రేపొద్దున్న ఎప్పుడు కండువా మార్చేసి ఉంటారో కూడా ఎవరికీ తెలియని పరిస్థితులు సైతం అందరూ చూసే ఉంటారు. 2024 ఎన్నికల తర్వాత కూడా ఇదే పరిస్థితి ఏపీలో నెలకొంది. వైఎస్ జగన్‌కు వరుస షాకులిస్తూ చచ్చే వరకూ పార్టీలోనో ఉంటానని, చచ్చాక వైసీపీ కండువానే కప్పుకుని పోతానని చెప్పిన నేతలే జంప్ అయిన వారిలో ఉన్నారు, ముహూర్తం ఫిక్స్ చేసుకుని కండువా మార్చడానికి సిద్ధమై కూర్చున్నారు. సరైన సమయం రావాలే కానీ జంప్ కావడానికి రెడీగా ఉన్న లీడర్లు లెక్కలేనంత మందే ఉన్నారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.ఎన్నికల ముందే మొదలైన జంపింగ్‌లు, వైసీపీ ఓడిన తర్వాత ఇంకాస్త పెరిగి, నాన్ స్టాప్‌గా కొనసాగుతూనే ఉన్నాయి.

# షర్మిలను కంట్రోల్ చేయడానికి జగన్ సంచలన వ్యూహం!



అమరావతి,గత ఎన్నికల్లో దారుణ ఓటమితో ఇబ్బందులు పడుతున్న జగన్ ను.. వలసలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. ఇప్పటికే బాలినేని శ్రీనివాసరెడ్డి లాంటి నేతలు టీడీపీ గూటికి చేరిపోయారు. రాజ్యసభ సభ్యులుగా ఉన్న మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు లాంటి వాళ్లు సైతం గుడ్ బై చెప్పారు. ఆళ్ల నాని సైతం ఈ రోజో రేపో సైకిల్ ఎక్కనున్నారు. దీంతో ఎప్పుడు ఏ నేత షాక్ ఇస్తారో తెలియక టెన్షన్ లో ఉన్నారు వైసీపీ అధినేత. ఇదిలా ఉంటే.. చెల్లి షర్మిల సైతం జగన్ కు పంటి కింద రాయిలా మారారు. అధికార కూటమి సర్కార్ తో పాటు అన్న జగన్ పై కూడా నిత్యం విమర్శలు గుప్పిస్తూ వస్తున్నారు. ఆస్తుల విషయలతో పాటు వ్యక్తి గత విభేదాలను కూడా పదే పదే ప్రస్తావిస్తూ ఇరుకున పెడుతున్నారు. గత ఎన్నికల్లోనూ షర్మిలతో విభేదాలు జగన్ ను దెబ్బకొట్టాయన్న విశ్లేషణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చెల్లికి షాక్ ఇచ్చేందుకు జగన్ వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఆ నేతలపై ఫోకస్..

గతంలో తన తండ్రితో పాటు పని చేసి కాంగ్రెస్ లోనే కొనసాగుతున్న నేతలపై జగన్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా షర్మిలపై అసంతృప్తిగా ఉన్న ఏపీ కాంగ్రెస్ సీనియర్ నేతల లిస్ట్ ను జగన్ తెప్పించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. వారందరినీ పార్టీలో చేర్చుకునేలా జగన్ స్కెచ్ వేస్తున్నట్లు తెలుస్తోంది. స్వయంగా జగనే వారితో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. నిన్న కర్నూలు జిల్లాలో ఓ వివాహ వేడుకకు వెళ్లిన జగన్ కాంగ్రెస్ సీనియర్ నేత శైలజానాథ్ తో చర్చలు జరిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన శైలజానాథ్ మంత్రిగా కూడా పని చేశారు. వైఎస్సార్ కు సన్నిహితుడిగా కూడా ఉన్నారు.రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి పీసీసీ చీఫ్ గా కూడా పని చేశారు. షర్మిల ఏపీ పీసీసీ చీఫ్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఆమె వైఖరిపై శైలజానాథ్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే జగన్ ఆయనతో చర్చలు జరిపి పార్టీలోకి ఆహ్వానించినట్లు సమాచారం. మరో వైపు అమలాపురం మాజీ ఎంపీ హర్ష కుమార్ ను కూడా పార్టీలోకి చేర్చుకోవాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన కాంగ్రెస్ నుంచి రెండు సార్లు అమలాపురం ఎంపీగా విజయం సాధించారు. ఆ ప్రాంతంలో బలమైన నేతగా ఉన్నారు. ముఖ్యంగా మాల సామాజిక వర్గంలో ఆయనకు పట్టు ఉంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ కూడా వర్గీకరణకు మద్దతు ఇస్తే తాను పార్టీ వీడేందుకు సిద్ధమని ప్రకటించారు. హర్ష కుమార్ ను చేర్చుకోవడం ద్వారా పార్టీ బలోపేతం కావడం మాత్రమే కాకుండా షర్మిలకు షాక్ ఇవ్వొచ్చన్న భావనలో జగన్ ఉన్నారన్న చర్చ ఏపీ పొలిటికల్ సర్కిల్స్ లో జోరుగా సాగుతోంది. వీరితో పాటు మరో 8 మంది కాంగ్రెస్ కీలక నేతలపై వైసీపీ ఫోకస్ పెట్టినట్లు సమాచారం. వీరందరినీ ఒకే సారి పార్టీలో చేర్చుకుని కేడర్ లో జోష్ తీసుకురావాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# మేడిగడ్డ కుంగుబాటు మానవ తప్పిదమే.. రిపోర్టులో కీలక విషయాలు

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నది మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు అని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శైలేంద్రకుమార్ జోషి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ విచారణ జరుపుతున్న సంగతి తెలిసిందే. దీంతో విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ ఎదుట జోషి బుధవారం బీఆర్‌కే భవనంలో హాజరయ్యారు. జోషితో పాటు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రజత్ కుమార్ కూడా హాజరు కాగా.. వీరిని కమిషన్ ప్రశ్నించింది. గత ప్రభుత్వం బ్యారేజీల నిర్మాణానికి లొకేషన్లు, నీటి లభ్యత వివరాలు, ఎలివేషన్, సొరంగాలు, కాలువలు వంటి అంశాల కోసం గూగుల్ మ్యాప్‌లు వినియోగించుకున్నట్లు తెలిపారు.

నాణ్యత, గేట్ల నిర్వహణలో లోపాలే కారణం..

మేడిగడ్డ వైఫల్యానికి కారణం ఏంటని కమిషన్ ప్రశ్నించగా.. సాంకేతిక నిపుణుడిని కాదని జోషి తెలిపారు. డిజైన్, ఆపరేషన్, నాణ్యత, గేట్ల నిర్వహణలో లోపాలే కారణం అయి ఉండవచ్చని జోషి అన్నారు. మేడిగడ్డ నుంచి నీరు మళ్లించడానికి క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందా? లేదా? అని జస్టిస్ ఘోష్ ప్రశ్నించగా.. సబ్ కమిటీ లేదని తెలిపారు. కేవలం సీఎం, మంత్రుల మధ్య జరిగిన సమావేశంలో మాత్రమే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అయితే ఈ నిర్ణయం సీఎం తీసుకున్నారా? అని ప్రశ్నించారు. దీంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమన్నారు. ప్రభుత్వం అంటే ఎవరని ఘోష్ ప్రశ్నించగా.. సీఎం, క్యాబినెట్ అని జోసి సమాధానమిచ్చారు.

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్‌ను ప్రశ్నించగా..

బ్యారేజ్‌లు సరిగ్గా నిర్వహించలేకపోవడానికి కారణం ప్రభుత్వ వైఫల్యాలే అని



జస్టిస్ ఘోష్ రజత్ కుమార్‌ను ప్రశ్నించారు. దీనికి అతను సమాధానమిస్తూ.. మేడిగడ్డ బ్యారేజీల నిర్వహణ సరిగ్గా జరగలేదని తెలిపారు. అన్ని పనులు పూర్తయి, ప్రారంభోత్సవం సమయానికి అతను బాధ్యతలు చేపట్టినట్లు రజత్ కుమార్ తెలిపారు.మేడిగడ్డ ఏడో బ్లాక్ కుంగడానికి కారణం ఏంటని ప్రశ్నించగా.. రివర్‌బెడ్ కింద పునాదుల నుంచి ఇసుక కొట్టుకుపోవడం లేదా బ్యారేజీ వద్ద ప్రవాహవేగం ఎక్కువగా రావడం వల్ల కూడా అయి ఉంటుందని రజత్‌కుమార్ అన్నారు. ఒప్పందం ప్రకారం పని పూర్తయిన తర్వాత ఏజెన్సీకి నిర్వహణ బాధ్యత ఉంటుంది. ఎందుకు చర్యలు తీసుకోలేదని అడిగారు. దీంతో రజత్ కుమార్.. కాంక్రీట్ దెబ్బతింటే అధ్యయనం చేయాలని, చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌కు సూచించామన్నారు. వరుసగా వరదలు వచ్చిన కూడా ఏం కాలేదన్నారు.

# క్యాన్సర్‌కు వ్యాక్సిన్...

మాస్కో, ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధికి త్వరలోనే వ్యాక్సిన్ అందుబాటులోకి రానున్నది. క్యాన్సర్‌కు టీకా అభివృద్ధి చేసినట్టు రష్యా బుధవారం చేసిన ప్రకటన క్యాన్సర్‌లో విప్లవాత్మకంగా మారే అవకాశం ఉంది. తమ దేశంలోని పలు పరిశోధన సంస్థలు కలిసి క్యాన్సర్‌ను ఎదుర్కొన్నంతనే ఎన్‌ఆర్‌ఎన్‌ఏ వ్యాక్సిన్‌ను తయారు చేసినట్లు రష్యా న్యూస్ ఏజెన్సీ టీఏఎస్ఎస్. వచ్చే ఏడాది నుంచి క్యాన్సర్ బాధితులకు ఉచితంగా ఈ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్టు రష్యా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పని చేసే రేడియాలజీ మెడికల్ రీసెర్చ్ సెంటర్ జనరల్ డైరెక్టర్ ఆండ్రే కాప్రిన్ తెలిపారు. క్యాన్సర్ కణితిని గుర్తించి, అంతర శరీర రోగ నిరోధక వ్యవస్థను ఈ ఎన్‌ఆర్‌ఎన్‌ఏ వ్యాక్సిన్ సిద్ధం చేస్తుంది. క్యాన్సర్ కణతుల అభివృద్ధిని, రోగ సంబంధిత కణితుల అభివృద్ధిని అడ్డుకోవడంలో ఈ వ్యాక్సిన్ సమర్థంగా పని చేస్తున్నట్టు ప్రీ గుర్తింపు' ట్రయల్‌లో తేలిందని గమలేయ నేషనల్ రిసెర్చ్ సెంటర్ ఫర్ ఎపిడెమియాలజీ అండ్ మైక్రోబయాలజీ డైరెక్టర్ అలెగ్జాండర్ గింట్స్‌బర్గ్. ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సైతం తాము క్యాన్సర్ వ్యాక్సిన్ తయారీకి చాలా చేరువలో ఉన్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. వ్యాక్సిన్ పేరు ఏంటనేది ఇంకా వెల్లడించలేదు. రష్యాలో క్యాన్సర్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. 2022లో రష్యాలో 6,35,000 క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి.



క్యాన్సర్ వ్యాక్సిన్ల తయారీకి ముమ్మర పరిశోధనలు

క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో వ్యాక్సిన్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. థెరటిక్ క్యాన్సర్ వ్యాక్‌లు క్యాన్సర్‌పై ఉండే నిర్దిష్ట ప్రొటీన్లు, యాంటీజెన్లను లక్ష్యంగా చేసుకొని, అంతం చేసేలా శరీర రోగ నిరోధక వ్యవస్థను సిద్ధం చేస్తారు. కొన్ని వ్యాక్సిన్లలో నిర్వీర్యం చేసిన లేదా మాడిఫై చేసిన వైరస్లను ఉపయోగిస్తున్నారు. ఇవేకాకుండా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వంటి క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయి.

# ఏపీలో భారీగా ఎర్రచందనం నిల్వలు



అమరావతి,శేషాచలం అడవుల్లో మాత్రమే లభించే ఎర్రచందనానికి దేశ విదేశాల్లో భారీగా డిమాండ్ ఉంది. స్మగ్లర్లు మాత్రం దొంగచాటుగా అమ్ముకొని కోట్లకు పడగలెత్తుతున్నారు. కానీ, ప్రభుత్వాలు మాత్రం అధికారిక విక్రయాల ద్వారా అంత పెద్ద మొత్తంలో ఆదాయాన్ని సమకూర్చుకోవడం లేదు. ఎర్రచందనాన్ని రాష్ట్రానికి ఆదాయ వనరుగా మార్చడానికి గతంలోని టీడీపీ ప్రభుత్వం 2014లో పెద్దఎత్తున ప్రయత్నాలు చేసింది. తిరుపతిలోని తిమ్మినాయుడుపాలెం సమీపంలో కేంద్రీయ ఎర్రచందనం గోడౌన్లను నిర్మించింది. ప్రపంచంలో ఎక్కడైనా స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను ఇక్కడికి తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేసింది. దాన్ని గ్రేడ్ల వారీగా విభజించి, ఇక్కడ గోడౌన్లలో భద్రపరిచింది.

గ్లోబల్ టెండర్లకు ఆహ్వానం..

ఎర్రచందనానికి భారీగా డిమాండ్ ఉన్న చైనా, జపాన్, జర్మనీ తదితర దేశాలకు ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ నుంచి ప్రత్యేక బృందాలను పంపించి మార్కెటింగ్ చేయించింది. గ్లోబల్ టెండర్లను నిర్వహించింది. 2018 సెప్టెంబరులో అత్యధికంగా 5 వేల టన్నుల ఎర్రచందనాన్ని విక్రయించి భారీగానే ఆదాయాన్ని సమకూర్చుకుంది. 2020లో వైఎస్సార్సీపీ సర్కారు 4, 343 టన్నుల్లో 300 టన్నులు, తర్వాత మూడు సంవత్సరాల్లో మరో 450 టన్నులు మాత్రమే విక్రయించగలిగింది.

త్వరలో 1000 టన్నులకు టెండర్లు

ప్రస్తుతం గోడౌన్లలో ఉన్న బఫర్ స్టాక్‌తో కలిపి 7 వేల టన్నులకు పైగా నిల్వలున్నాయి. ఎర్రచందనం విక్రయాల్లో భాగంగా 20వ సారి గ్లోబల్ టెండర్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. త్వరలో సుమారు వెయ్యి టన్నుల ఎర్రచందనం దుంగలను వేలం వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

టన్నుకు 65 లక్షల నుంచి ఆపైనే..

ధర నిర్ణయించేందుకు అక్టోబరులో పీసీసీఎఫ్ ఆర్కే సుమన్ నేతృత్వంలోని కమిటీ గోడౌన్లలోని 50 లాట్లలో ఉన్న దుంగలను పరిశీలించి గ్రేడ్ల వారీగా విభజించారు. ఎర్రచందనం దుంగల రంగును నమోదు చేశారు. ఏ గ్రేడు టన్ను ధర 65 లక్షల రూపాయల నుంచి 75లక్షల రూపాయలు, బీ గ్రేడు 36 లక్షల రూపాయలు, సీ గ్రేడు 20 లక్షల రూపాయలు, ఎన్ గ్రేడు 7లక్షల రూపాయలు, పొడి, పేళ్లు, వేర్లు టన్నుకు 60 వేల రూపాయలుగా ధరలు నిర్ణయించారు. ఇక ఈ ఎర్రచందనం దుంగలకు టెండర్లు నిర్వహించడమే మిగిలి ఉంది.

అంతరించిపోతున్న జాతుల జాబితాలో..

రెండు సంవత్సరాల క్రితం వరకు ఎర్రచందనం వృక్షం అంతరించిపోతున్న జాతుల జాబితా లో ఉండేది. ఈ జాబితాలో ఉన్న వృక్ష, జంతు జాతుల మనుగడను కాపాడే లక్ష్యంతో ఏర్పడిన అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం ఎర్రచందనం వ్యాపారంపై ఆంక్షలు ఉండేవి. విలువ ఆధారిత వస్తువులకు మాత్రమే ఎటువంటి ఆంక్షలు లేకుండా వ్యాపారం జరిగేది. ఎర్రచందనం దుంగల వేలంపై కూడా ఇటీవలి వరకూ చాలా ఆంక్షలుండేవి. ఇప్పుడు ఆ సమస్య లేనందున వేలం వేసేందుకు ప్రభుత్వానికి అవకాశం లభించింది.

స్మగ్లింగ్‌ను ఉపేక్షించం..

ఎర్ర చందనం అక్రమ రవాణాను ఉపేక్షించబోమని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్ర పవన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సహజ వనరుల్ని దోచుకునేం దుకు యత్నించేవారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాల్ని అరికట్టడానికి తిరుపతి రెడ్ శాండర్స్ యాంటీ టాస్క్‌ఫోర్సు చేస్తున్న కృషిని అభినందించారు.

# ఫార్ములా-ఈ కార్ల రేసు వ్యవహారంలో ఎం జరిగింది?



హైదరాబాద్, హైదరాబాద్?లోని హుస్సేన్ సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కిలోమీటర్ల ట్రాక్‌లో 2023 ఫిబ్రవరి 10,11 తేదీల్లో నిర్వహించిన మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీకి దేశ వ్యాప్తంగా అభిమానులు హాజరయ్యారు. అది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న మరో మారు నిర్వహించాలని భావించారు. అయితే 2023 డిసెంబర్?లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఒప్పందంలో పేర్కొన్న అంశాలను పాటించకపోవడంతో తాము హైదరాబాద్ రేస్ నుంచి తప్పుకొంటున్నట్లు అదే నెలలో ఫార్ములా-ఈ ఆపరేషన్స్ ప్రకటించింది. దాంతో సెషన్ రద్దు అయ్యింది. ఈ పోటీల నిర్వహణలో ఉల్లంఘనలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. బోర్డు, ఆర్థికశాఖ నుంచి ముందస్తు అనుమతి లేకుండా రూ. 55 కోట్లను విదేశీ సంస్థకు హెచ్‌ఎండీఏ చెల్లింపులు చేయడం ప్రధాన అభియోగం. దీనిపై వివరణ ఇవ్వాలని గతంలో పురపాలకశాఖ బాధ్యతలు నిర్వహించిన సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్?కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మెమో సైతం జారీ చేశారు. సీఎస్ మెమోకు సమాధానం ఇచ్చిన అర్వింద్ కుమార్ ప్రక్రియ త్వరగా జరగాలన్న ఉద్దేశంతోనే చెల్లింపులు చేశామని పురపాలక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోనే జరిగిందని వివరణ ఇచ్చారు. ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ), ఏస్ నెక్ట్స్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్, పురపాలకశాఖ మధ్య 2022 అక్టోబర్ 25న త్రైపాక్షిక ఒప్పందం కింద లాంగ్-ఫాం ఎల్ఎఫ్ఏ జరిగిందని ఆయన తెలిపారు. 9,10,11,12 సీజన్ల కార్ రేసులు నిర్వహించేలా ఈ ఒప్పందం కుదరిందని తెలిపారు. తొమ్మిదో సీజన్ కార్ రేస్?ను 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో హైదరాబాద్?లోని నెక్లెస్ రోడ్?లో నిర్వహించారని అప్పటి పురపాలకశాఖ మంత్రి ఆమోదంతోనే ఒప్పందం కుదిరిందని, శాఖాధిపతిగా తాను ఎంఓయూ చేశానని అర్వింద్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి సీజన్?లో పెట్టుబడి పెడతానన్న ప్రమోటర్ తొలి సీజన్?లో తనకు నష్టం వచ్చిందంటూ లేఖలు రాసినట్లు పురపాలకశాఖ పేర్కొంది. పదో సీజన్?కు వచ్చే సరికి ప్రమోటర్?గా ఉండేందుకు ఏస్ నెక్ట్స్?జెన్ ప్రైవేట్ లిమిటెడ్ ముందుకు రాలేదు. ఒప్పందాన్ని రద్దు చేసుకోలేదు. హైదరాబాద్?లో రేసు నిర్వహించేందుకు ఎఫ్ఈఓ ఆసక్తి చూపిందని, తగిన సమయం లేదనందువల్ల ప్రత్యామ్నాయ ప్రమోటర్?ను ఖరారు చేయడంలో జాప్యం జరుగుతున్నందున పదో సీజన్ నిర్వహణపై ముందుకెళ్లాలని పురపాలక శాఖ మంత్రి సూచించారని వివరించారు. నిధుల చెల్లింపునకు సంబంధించి సెప్టెంబర్ 25న ఎఫ్ఈఓ నుంచి వచ్చిన మెయిల్ ఆధారంగా 2023 సెప్టెంబర్ 27న మంత్రికి ఫైల్?ను సర్క్యులేట్ చేసి హెచ్‌ఎండీఏను ప్రమోటర్?గా, హోస్ట్ సిటీగా చేర్చామన్న ఆయన తర్వాత ప్రమోటర్?తో ఎఫ్ఈఓ ఒప్పందాన్ని రద్దు చేసుకొందని పేర్కొన్నారు. దీంతో త్రైపాక్షిక ఒప్పందం కాస్తా ఎఫ్ఈఓ, హెచ్‌ఎండీఏల మధ్య ద్వైపాక్షిక ఒప్పందంగా మారినట్లైంది. ఎఫ్ఈఓకు అక్టోబర్ ఐదో తేదీన 23 కోట్లు, 11న మరో రూ. 23 కోట్లు కలిపి మొత్తం రూ. 46 కోట్లను హెచ్‌ఎండీఏ నుంచి చెల్లించారు. పన్నుల కింద మరో రూ. 9 కోట్లు కూడా హెచ్‌ఎండీఏ చెల్లించింది. రేసులో హెచ్‌ఎండీఏ ప్రమోటర్?గా చేరినా అందుకు బోర్డు ఆమోదం తీసుకోలేదని ప్రభుత్వం గుర్తించింది. ఎఫ్ఈఓ, హెచ్‌ఎండీఏ మధ్య ద్వైపాక్షిక ఒప్పందం 2023 అక్టోబర్ 30న కుదిరింది. దాని కంటే ముందే హెచ్‌ఎండీఏ డబ్బులు చెల్లించింది. అక్టోబర్ 11న రెండో దఫాగా రూ. 23 కోట్లు చెల్లించడానికి ముందే ఎన్నికల షెడ్యూల్ వెలువడిందని, అయిప్పటికీ ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకోలేదని ప్రభుత్వం గుర్తించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు రూ. 43 కోట్లను పౌండ్లుగా మార్చి ఎఫ్ఈఓకు చెల్లించిందని, ఇలా చెల్లించాలంటే రిజర్వ్ బ్యాంకు అనుమతి అవసరమని, అనుమతి తీసుకోపోవడం ఉల్లంఘనల కిందకు వస్తుందని ఏసీబీకి ఇచ్చిన ఫిర్యాదులో పురపాలకశాఖ పేర్కొంది. ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో ఒప్పందం కుదరడానికి ముందే నిధులు చెల్లించడం, నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడంపై ప్రభుత్వం విచారణ చేపట్టింది. ఈ అంశంపై విచారణ చేపట్టాలని అవినీతి నిరోధక శాఖకు అక్టోబర్ నెల చివరి వారంలో పురపాలకశాఖ లేఖ రాసింది. అటు హైదరాబాద్ నగరం, తెలంగాణ ప్రతిష్ట పెంచేందుకు ఫార్ములా-ఈ రేసును తీసుకొచ్చేందుకు ఎంతగానో కృషి చేశామన్న అప్పటి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ తదుపరి సెషన్ నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు ఉండరాదన్న ఉద్దేశంతోనే తాము నిధుల చెల్లింపుపై నిర్ణయం తీసుకున్నామని మీడియాకు తెలిపారు. పురపాలక శాఖ మంత్రిగా, హెచ్‌ఎండీఏ వైస్ ఛైర్మన్?గా తాను అప్పటి హెచ్‌ఎండీఏ కమిషనర్?గా ఉన్న అర్వింద్ కుమార్?కు ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. హెచ్‌ఎండీఏకు ఛైర్మన్?గా ఉన్న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనుమతి కూడా ఉందని తెలిపారు. ఇందులో ఎలాంటి తప్పు లేదని త్రైపాక్షిక ఒప్పందంలోని సంస్థ తప్పుకోవడంతో రేసు నిర్వహణ కోసం నిర్ణయం తీసుకున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. ఎలాంటి ఉల్లంఘనలు చోటు చేసుకోలేదని, ఎక్కడా దుర్వినియోగం జరగలేదని ఆయన వివరించారు.విచారణ కోరుతూ ఏసీబీకి లేఖ వచ్చినప్పటికీ బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి విచారణ జరపాలంటే వారి స్థాయిని బట్టి ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి ఉంది. దీంతో అప్పటి పురపాలకశాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కేటీఆర్?పై ఎఫ్ఐఆర్ నమోదుకు అనుమతి కోసం గవర్నర్?కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. అప్పటి పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్?పై కేసు నమోదుకు ప్రభుత్వం ఇప్పటికే అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఏసీబీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లేఖ రాశారు. అప్పటి చీఫ్ ఇంజనీర్?పై కేసు నమోదు చేసి, విచారణ జరిపేందుకు కూడా పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి అంగీకారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ లేఖపై మొదట న్యాయ సలహా కోరిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తాజాగా కేటీఆర్‌పై విచారణకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# కారు పార్టీకి 2025 ఏడాది కష్టాలు.. అతి విశ్వాసమే కొంప ముంచిందా?

హైదరాబాద్,2025 ఏడాది కారు పార్టీకి కష్టాలు తప్పవా? అసలు కష్టాలు ఇప్పుడే మొదలయ్యాయా? ఈ ఏడాది కాస్త హ్యాపీగా గడిచిపోయిందా? వచ్చే ఏడాది కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులకు ఇబ్బందులు తప్పవా? అవి విశ్వాసమే కేటీఆర్‌కు ఇబ్బందులు తెచ్చిపెట్టాయా? నోరు జారడం కూడా ఇందుకు కారణమా అవుననే అంటున్నారు కొందరు రాజకీయ విశ్లేషకులు.అధికారం కోల్పోయిన తర్వాత తొలి ఏడాది బీఆర్ఎస్ పార్టీకి ప్రశాంతంగా గడిచి పోయింది. కేవలం ఢిల్లీ లిక్కర్ కేసు తప్పితే పెద్దగా ఇబ్బందులు రాలేదు. కాకపోతే నేతలు వలసపోవడం కాస్త కుంగ దీసింది. ఇప్పటికే ఆ పార్టీని మేడిగడ్డ బ్యారేజ్ అంశం, విద్యుత్ కొనుగోళ్లు వంటి అంశాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.వీటికి సంబంధించి విచారణ జోరుగా సాగుతోంది. వచ్చే నెల చివరికి నివేదిక రానుంది. దీనికితోడు ఫార్ములా ఈ -రేస్, ఔటర్ రింగ్ రోడ్డు టోల్ కాంట్రాక్టు వంటి కొత్త సమస్యలు తరుముకుంటూ వచ్చేశాయి. దీంతో ఏం చెయ్యాలో తెలియక తికమకపడుతున్నారు కీలక నేతలు.పదేళ్లు అధికారంలో ఉండడంతో బీఆర్ఎస్ నేతలకు అతి విశ్వాసం అమాంతంగా పెరిగిపోయింది. దాని ఫలితమే ఈ సమస్యలకు కారణం. ఈ లెక్కన కారు పార్టీ నేతలు కోరి తెచ్చుకున్న కష్టాలేనన్న మాట. ఆనాటి పాలకులు చాలా లాజిక్‌లు మిస్సయ్యారు.రాజకీయ నేతలు ఎక్కువ కాలం అధికారంలో ఉండరన్నది తొలి పాయింట్. రాజకీయాల్లో ఉంటారు.. కానీ అధికారం తక్కువ సమయంలో ఉంటారన్నది రెండోది. అధికారంలో ఉన్నప్పుడు అత్యంత బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంటుంది. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఎలా ఉంటుందో ఇప్పుడే చూస్తున్నాం.తామే అధికారంలో ఉంటామనే అతి విశ్వాసం కూడా బీఆర్ఎస్‌ను కిందికి పడేలా చేసింది. ఒక్కోసారి తొందరపాటు చర్యలు నేతల మెడకు చుట్టు కుంటాయి. నిబంధనలు అతిక్రమించి చట్టాలను తమ చేతుల్లోకి తీసుకోవడం మరింత ఇబ్బందులకు గురి చేస్తుంది. అధికారం పోయిన తర్వాత పైసమస్యలు నష్టాన్ని చేకూరుస్తాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.కేటీఆర్ చేసిన పనే ఇందుకు ఓ ఎగ్జాంపుల్. గత ప్రభుత్వంలో కేటీఆర్ షాడో ముఖ్యమంత్రి అని చాలామంది నేతలు ఆఫ్ ద రికార్డులో చెబుతారు. నన్నెవరు ఏం చేస్తారు.. అధికారం మా శాశ్వతం అని అనుకున్నారు. అదే ఆయనకు ఇబ్బందులు తెచ్చిపెట్టింది.ఫార్ములా ఈ -రేస్ గురించి కేబినెట్ దృష్టికి తెస్తే సంతకాలు పెట్టకుండా ఆపే శక్తి ఎవరికైనా ఉందా? కేబినెట్ అప్రూవల్ అనేది ఐదు నిమిషాల పని. హెచ్‌ఎండీఏకు ఎలాగూ కేటీఆర్ డిపార్టుమెంట్. దానికి ఛైర్మన్ ముఖ్యమంత్రి, ఉపాధ్యక్షుడు కేటీఆర్. ఇక ఫైనాన్స్ డిపార్టుమెంట్ క్లియరెన్స్




గురించి అప్పటి మంత్రి హరీష్‌రావు ఫోన్ చెప్పినా సరిపోయేది. ఆ తర్వాత ఆర్బీఐ నుంచి అనుమతి ఈజీగా అయ్యేది.వీటిని కేటీఆర్ ఎందుకు ఉపయోగించులేదన్నది అసలు విషయం. అంటే దీని వెనుక ఏదో జరిగిందన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా మొదలైపోయింది. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అరెస్ట్ చేస్తే జైలుకి వెళ్లి పుస్తకాలు చదువుతానని ఓపెన్ గా చెప్పారు కేటీఆర్. పాదయాత్ర చేసి మళ్లీ అధికారంలోకి వస్తామని నోరు జారడం వంటివి ఒక్కోసారి వెంటాడుతాయి.ముఖ్యనేతలకు కేసులు వెంటాడడంతో ఏం చెయ్యాలో దిక్కుతోచని స్థితిలో పడ్డారు మిగతా నేతలు. జరుగుతున్న పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్నారు. కుదురుకుంటే ఓకే.. లేకుంటే అన్నీ సర్దుకుని కారు దిగే ఆలోచన కొందరున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

## అమెరికాలో బర్డ్ ఫ్లూ కలకలం..

కాలిఫోర్నియా, అమెరికాలోని కాలిఫోర్నియాలో బర్డ్ ఫ్లూ (హెచ్5ఎన్1) కలకలం రేపుతోంది. 34 మంది ఈ వైరస్ బారిన పడడంతో రాష్ట్రంలో ఎమర్జెన్సీ విధిస్తూ గవర్నర్ గవిన్ న్యూసమ్ ఆదేశాలు జారీ చేశారు. వైరస్ వ్యాప్తిని అరికట్టే చర్యలు తీసుకుంటున్నట్టు గవర్నర్ తెలిపారు. దక్షిణ కాలిఫోర్నియాలోని ఓ డెయిరీ ఫాంలోని ఆవుల్లో ఈ వైరస్‌ను గుర్తించారు. వైరస్ ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి సంక్రమించిన ఆధారాలు లభించలేదని గవర్నర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ వైరస్ బారినపడిన వారందరూ ఆ డెయిరీ ఫాంలో పనిచేసినవారు, అక్కడికి దగ్గర్లో ఉన్నవారేనని వివరించారు. ఈ వైరస్ వల్ల సాధారణ ప్రజలకు ఎలాంటి ముప్పు లేదని అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com